క్లుప్తంగా

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే మానుగుంట

కందుకూరు: ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన నగదు చెక్కులను ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి సోమవారం స్థానిక కార్యాలయంలో అందజేశారు. గుడ్లూరు మండలం కొత్తపేట గ్రామానికి చెందిన బంక బ్రహ్మయ్యకు రూ 3.50 లక్షలు, పట్టణానికి చెందిన గొర్రెపాటి తేజస్వీకి రూ. 65 వేల చెక్కులను అందజేశారు.

నేడు జగనన్న ఆరోగ్య సురక్ష

లింగసముద్రం: జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం మండలంలోని పెంట్రాల సచివాలయం వద్ద నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ శేషు బాబు తెలిపారు. పెంట్రాల పంచాయతీలోని పెంట్రాల, రాళ్లపాడు, చీమలపెంట గ్రామాల ప్రజలు ఈ ఆవకాశాన్ని వినియోగించుకుని వైద్య పరీక్షలు చేయించుకోవాలని కోరారు.

జగనే ఎందుకు కావాలంటే.. షెడ్యూల్ ఇదే!

ఉలవపాడు: ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో సచివాలయాల వారీగా సందర్శన షెడ్యూల్ ఇచ్చినట్లు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జేసీఎస్ కన్వీనర్ ధనకోటేశ్వరరావు, మండల కన్వీనర్ పోతురాజుల తెలిపారు. 1న ఉలవపాడు 1, 2 న ఉలవపాడు2, 3 న ఉలవపాడు 3, 6 న భీమవరం 1, 7న భీమవరం 2, 8న చాగల్లు, 9న చాకిచర్ల, 10న కరేడు 1, 13న మన్నేటికోట, 14న వీరేపల్లి గ్రామ సచివాలయాల పరిధిలో ఈ కార్యక్రమం ఉంటుందని తెలిపారు.

28న మాలకొండ ఆలయం మూసివేత

వలేటివారిపాలెం: ఈ నెల 28న శనివారం మాలకొండ దేవాలయం సాయంత్రం 4 గంటలకు మూత వేయనున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి కేబీ శ్రీనివాసరావు తెలిపారు. అక్టోబర్ 29 తెల్లవారు జామున 1.05 గంటల నుంచి 2.22 గంటల వరకు పాక్షికంగా చంద్ర గ్రహణం కనిపిస్తుందని తెలిపారు. భక్తులు 4 గంటల్లోపే దర్శనం చేసుకోవాలన్నారు.

ఆయుధ పూజ నిర్వహించిన ఎస్‌ఐ



ఆయుధ పూజలో పాల్గొన్న ఎస్‌ఐ శ్రీకాంత్‌తో సిబ్బంది

మద్దిపాడు: శరన్నవరాత్రుల్లో భాగంగా మండల కేంద్రం మద్దిపాడు పోలీస్ స్టేషన్‌లో ఎస్‌ఐ శ్రీకాంత్ మంగళవారం విజయదశమి రోజున ఆయుధ పూజలో పాల్గొన్నారు. స్టేషన్‌లో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక ఆలయ అర్చకుడు గంగాధర శర్మ ఆధ్వర్యంలో స్టేషన్‌లో ఆయుధ పూజ నిర్వహించారు. పండుగ సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిబ్బందితో గస్తీ నిర్వహించారు. కార్యక్రమంలో ఆయన వెంట స్టేషన్ సిబ్బంది ఉన్నారు.

27న ప్రత్యేక విద్యుత్ అదాలత్

నాగులుప్పలపాడు: మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో ఉన్న వివిధ రకాల విద్యుత్ సమస్యలను పరిష్కరించడం కోసం ఈ నెల 27న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 వరకు ఉప్పుగుండూరు సబ్ స్టేషన్‌లో ప్రత్యేక విద్యుత్ అదాలత్ నిర్వహించనున్నట్లు ఏఈ రమేష్ బాబు తెలిపారు. ఈ విద్యుత్ అదాలత్‌లో జిల్లా స్థాయి విద్యుత్ అధికారులు, సీజీఆర్ఎఫ్ చైర్మన్ తోపాటు వివిధ స్థాయి అధికారులు పాల్గొననున్నట్లు తెలిపారు. మండల వ్యాప్తంగా ఉన్న వివిధ రకాల విద్యుత్ సమస్యలను ఈ అదాలత్ ద్వారా పరిష్కరించుకోవాలన్నారు.

పాలస్తీనాపై మారణకాండ ఆపాలి

నాగులుప్పలపాడు: ఇజ్రాయేల్-హమాస్ యుద్ధం పేరిట గాజాలోని పాలస్తీనియన్ల పై ఇజ్రాయెల్ మారణకాండను ఆపాలని ప్రజాస్వామ్యవాదులు జుజ్జూరి జయంత్ బాబు, కాట్రగడ్డ శ్రీనివాసరావు, షేక్ మహబూబ్ బాషా అన్నారు. పాలస్తీనియన్ల పట్ల మానవతా దృక్పథంతో వ్యవహరించాలని మంగళవారం అమ్మనబ్రోలు గ్రామంలోని ముస్లిం ప్రాంతంలో సభ ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో షేక్ కరిముల్లా, సయ్యద్ అమానుల్లా, షేక్ జమీర్, సింగమనేని కృష్ణమూర్తి, అబ్దుల్ సత్తార్, ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.



సంఘీభావం తెలుపుతున్న ప్రజాస్వామ్యవాదులు

వైభవంగా దసరా మహోత్సవం



దొంతులమ్మ తల్లి గుడిలో మహిషాసురమర్దిని అలంకారం



ఉలవపాడులో అంకమ్మతల్లి గ్రామోత్సవం




పామూరులో స్వర్ణ కవచ అలంకారంలో కన్యకాపరమేశ్వరీదేవి



సీఎస్‌పురంలో విజయదుర్గాదేవిగా పెద్దమ్మ అమ్మవారు



వల్లూరులో మహిషాసురమర్దిని దేవిగా వల్లూరమ్మ



సింగరాయకొండ: మహిషాసుర మర్దిని అలంకరణలో చెట్టు మహాలక్ష్మమ్మ



జరుగుమల్లి: ప్రత్యేక అలంకరణలో పోలేరమ్మ తల్లి



నందనమారెళ్ల దేవస్థానంలో ప్రత్యేక పూజలు చేస్తున్న ఎమ్మెల్యే బుర్రా దంపతులు



కందుకూరు : ఆలవేటి మండప నిర్మాణానికి శిలాపూజ చేస్తున్న ఎమ్మెల్యే



కనిగిరి: అన్నదానం ప్రారంభిస్తున్న పీడీసీసీబీ చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి (బన్ని)



వల్లూరమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న వరికూటి అశోక్‌బాబు, నాయకులు



మర్రిపూడి: రాజరాజేశ్వరి దేవి అవతారంలో అమ్మవారు



పొన్నలూరు: ముత్తరాసుపాలెంలో రాజరాజేశ్వరి దేవి అలంకరణలో అమ్మవారు



పామూరులో రాజరాజేశ్వరిగా వాసవీమాత



పామూరు: విజయదుర్గాదేవిగా మహాలక్ష్మి అమ్మవారు



జరుగుమల్లిలోని కె.బిట్రగుంట గ్రామోత్సవంలో దుర్గాదేవి



భైరవకోనలో పూర్ణాహుతిని తీసుకు వస్తున్న అర్చకులు, చైర్మన్, భక్తులు

కనిగిరి రూరల్: దసరా మహోత్సవాల సందర్భంగా ఎమ్మెల్యే, ఎన్జీ రంగా వర్శిటీ బోర్డు మెంబర్ బుర్రా మధుసూదన్ యాదవ్, లక్ష్మీ దంపతులు సోమ, మంగళవారాల్లో పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. మండలంలోని నందనమారెళ్లలోని కొండపై కొలువై ఉన్న బాలకోటేశ్వరస్వామి దేవస్థానంలో జరిగిన చండీ హోమంలో ఎమ్మెల్యే బుర్రా దంపతులు పాల్గొని విశిష్ట పూజలు చేశారు. సాయిబాబ గుడిలో, శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం, అంకాళమ్మగుడి తదితర ఆలయాల్లో విశిష్ట పూజలు చేశారు. మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్, వాసవీ సత్ర సముదాయాల జాతీయ అధ్యక్షుడు దేవకి వెంకటేశ్వర్లు, సీనియర్ న్యాయవాది, పార్టీ నాయకులు మాచవరం సుబ్రహ్మణ్యం, కేటీఆర్ విద్యా సంస్థల అధినేత కుందురు తిరుపతిరెడ్డి, దేవకి సుబ్రహ్మణ్యం, పెన్నా వెంకటేశ్వర్లు, పార్టీ మండల అధ్యక్షులు సంగు సుబ్బారెడ్డి, జి. బొర్రారెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

కందుకూరు: గ్రామదేవత అంకమ్మతల్లి ఆలయ నిర్మాణం రెండో దశలో భాగంగా చేపట్టనున్న అలవేటి మండప నిర్మాణానికి ఆదివారం ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి శిలా పూజ నిర్వహించారు. దసరా పండగను పురస్కరించుకుని పూజలు చేశారు. భక్తుల మనోభావాలకు అనుగుణంగా మండప నిర్మాణం చేస్తామని వివరించారు. కమిటీ సభ్యులు ఎనిమిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఆవుల మాధవరావు, కొడాలి కోటేశ్వరరావు, మాలకొండయ్య, జి శ్రీనివాసులు, మంచిరాజు మురళీకృష్ణ, ఆలయ శిల్పి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

హనుమంతునిపాడు: మండల ప్రజలు దసరా వేడుకలను మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ఇళ్లలోనే దుర్గమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.

కనిగిరి రూరల్: గత పది రోజుల నుంచి జరుగుతున్న దేవి శరన్నవ రాత్రులు మంగళవారంతో ముగిశాయి. విజయ దశమి రోజున అమ్మవారు పలు ఆలయాల్లో ప్రత్యేక రూపాలంకరణలో దర్శనమిచ్చారు. కనిగిరి పట్టణంతోపాటు, మండలంలోని వివిధ గ్రామాల్లోని ఆలయాల్లో విశిష్ట పూజలు జరిగాయి. అన్నదాన కార్యక్రమాన్ని పీడీసీసీబీ చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి,సరితా దంపతులు ప్రారంభించారు. జెడ్పీటీసీ మడతల కస్తూరెడ్డి, హజరత్తమ్మ దంపతులు పాల్గొన్నారు.

గుడ్లూరు: దసరా పండుగ భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. గుడ్లూరులోని నీలకంఠేశ్వర ఆలయంలో పార్వతీ అమ్మవారిని పట్టువస్త్రాలతో, పూలతో ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు.

టంగుటూరు: జిల్లాలోని ప్రసిద్ధిగాంచిన వల్లూరమ్మ తల్లిని దసరా పండగ సందర్భంగా వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి ఆశోక్‌బాబు మంగళవారం దర్శించుకున్నారు. ఆలయ ట్రస్టు బోర్డు చైర్మన్ కాలె శ్రీనివాసరావు, ఈఓ రమేష్, ప్రధాన అర్చకులు నాగేశ్వరరావు, ఉప ప్రధాన అర్చకులు ఉమాశంకర్ పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. వైఎస్సార్ సీపీ జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షుడు చింతపల్లి హరిబాబు, గుండపరెడ్డి శ్రీహరిరెడ్డి, కొమ్మాలపాటి మదనమనోహరరావు, చుండూరి సురేష్, నల్లూరి వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు. మండలంలోని అన్ని గ్రామాల ఆలయాలల్లో దసరా వేడుకలు ఘనంగా నిర్వహించారు. టంగుటూరు ఎస్సై ఖాదర్ బాషా సిబ్బందితో కలిసి ఆయుధ పూజ నిర్వహించారు.



భైరవకోనలో చండీహోమం నిర్వహిస్తున్న అర్చకులు, పాల్గొన్న చైర్మన్, భక్తులు



టంగుటూరు పోలీసు స్టేషన్లో ఆయుధ పూజ చేస్తున్న ఎస్సై ఖాదర్‌బాషా



సింగరాయకొండ షిరిడీ సాయిమందిర్‌లో దసరా వేడుకలలో పాల్గొన్న భక్తులు



సింగరాయకొండ: బాబా ఆలయంలో 108 మంది మహిళలతో హారతి

మెరుగైన వైద్యసేవలు అందించాలి



పామూరులో వైద్యశాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బుర్రా, పక్కన డాక్టర్ హేమసుధ

పామూరు: వైద్యశాల యాజమాన్యం సేవా దృక్పథంతో ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించి ప్రజాదరణ పొందాలని ఎమ్మెల్యే, ఆచార్య ఎన్‌జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యుడు బుర్రా మధుసూదన్‌యాదవ్ అన్నారు. మండల కేంద్రమైన పామూరులో డాక్టర్ గద్దే హేమసుధ ఏర్పాటుచేసిన బాలాజీ హాస్పిటల్‌ను ప్రారంభించారు. గంగసాని హుసేన్‌రెడ్డి, పువ్వాడి రాంబాబు, గద్దే సుధాకర్, యాదాల సాయికిరణ్, చాంద్‌బాషా, గట్లా విజయబాస్కర్‌రెడ్డి, ఖాదర్‌బాషా, చల్లా సుబ్బారావు, చెనికల శ్రీను, గాజులపల్లి వెంకటేశ్వరరెడ్డి, బి.మార్కు, షేక్ అబ్దుల్, ఆకుపాటి వెంకటేష్, శ్రీరాం శ్రీను పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి రూ.3 లక్షల విరాళం



పామూరు: విరాళం అందజేస్తున్న దాతలు



విరాళం అందజేస్తున్న ప్రిన్సిపాల్ రవికుమార్

పామూరు: మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం మిట్టపాలెం శ్రీనారాయణస్వామి ఆలయం వద్ద నిర్మించతలపెట్టిన మహాప్రాకార నిర్మాణానికి దాతలు రూ .3 లక్షల విరాళం ప్రకటించారు. మంగళవారం గుంటూరు జిల్లా ఫిరంగిపురం గ్రామానికి చెందిన రావిపాటి లక్ష్మి, నరేంద్ర, శ్రీమతి అమరావతి ఆలయ చైర్మన్ కొమ్మినేని చిన ఆదినారాయణ, ఈవో జి.రమణారెడ్డిలకు అందజేశారు.

కందుకూరు: అంకమ్మతల్లి ఆలయ నిర్మాణానికి టీఆర్ఆర్ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ రవికుమార్, సతీమణి శివకల్యాణి రూ. 1,00,001 విరాళాన్ని కమిటీ సభ్యులకు ఆదివారం అందించారు. మండప నిర్మాణం కూడా విజయవంతంగా పూర్తి చేస్తామని సభ్యులు చెప్పారు. గ్రామదేవత వారసత్వ ధర్మకర్త దివి లింగయ్యనాయుడు, వెంకట్‌రెడ్డి, మురళీకృష్ణ, మాలకొండయ్య, శ్రీనివాసులు పాల్గొన్నారు.

బాలిక అదృశ్యంపై కేసు నమోదు

హనుమంతునిపాడు: మండల కేంద్రం హనుమంతునిపాడు గ్రామంలో 13 ఏళ్ల బాలిక అదృశ్యంపై తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు మంగళవారం కేసు నమోదు చేశారు. ఈ నెల 22వ తేదీ నుంచి తన కుమార్తె కనిపించడం లేదని తండ్రి ఫిర్యాదులో పేర్కొన్నాడు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శివనాగరాజు తెలిపారు.

వైభవంగా పారువేట మహోత్సవం



కూచిపూడితో ఆకట్టుకున్న చిన్నారులు

కందుకూరు: దసరా పండుగను పురస్కరించుకుని ప్రతి ఏటా నిర్వహించే పారువేట మహోత్సవం మంగళవారం పట్టణంలో వైభవంగా సాగింది. ఉత్సవాల్లో భాగంగా పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో కొలువైన దేవతామూర్తులు పురవీధుల్లో ఊరేగింపు అనంతరం అంకమ్మతల్లి దేవాలయ ప్రాంగణానికి చేరుకున్నారు. పట్టణంలోని అన్ని ఆలయాల నుంచి దేవతలు, దేవుళ్ల ఉత్సవ విగ్రహాలు ఒక్కచోట కొలువై భక్తులకు దర్శనమిచ్చారు. ఈ వేడుకకు ప్రతి ఏడాది అంకమ్మతల్లి ఆలయ ప్రాంగణంలో నిర్వహించడం ఆనవాయితీ. పెద్దబజార్‌లోని శ్రీకృష్ణుడు, విఘ్నేశ్వరుడు, శ్రీరాములవారు, వాసవీకన్యకాపరమేశ్వరి, శివుడు తదితర దేవతామూర్తులు ఒకచోట కొలువై భక్తులకు దర్శనమిచ్చారు. దేవతామూర్తులను దర్శించుకునేందుకు పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. అంకమ్మతల్లి ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న భక్తులు అమ్మవారిని దర్శించుకునేందుకు క్యూ కట్టారు. అలాగే పలువురు ప్రముఖులు అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను అలంచాయి. చిన్నారులు కూచిపూడి, బలిజపాలెం యూత్ ఆధ్వర్యంలో కోలాటం, సత్యహరిశ్చంద్ర నాటకం వంటి పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. భక్తులు పెద్ద ఎత్తున తరలిరావడంతో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా డీఎస్పీ రామచంద్ర, సీఐ నఫీజ్‌భాష ఆధ్వర్యంలో భద్రత పర్యవేక్షించారు.



పారువేట ఉత్సవంలో భాగంగా కొలువైన దేవతామూర్తులు



వేడుకలకు హాజరైన భక్తులు